R.No.M 3152. Estd. 1930.

# జమీన్ రైతు

THE ZAMIN RYOT
A TELUGU NATIONAL KISAN WEEKLY, NELLORE. (S.I.)

సంపుటం 16 సంచిక 40 | శుక్రవారం - 28—9—45 - నెల్లూరు. | వెల 0—1—6.

## ఎలెక్షన్ ఢంకా

కొట్టరా ఢంకా గొట్టరా
భారత వీరా ॥కొ॥

కొట్టరా యీ భరతభూమిలొ
కోట్లకొలదిగ తిండిలేకను
నిల్వనీడవున దప్పువారం
తల్లు పోలేవారెవరులని కొ॥

ఆలుబిడ్డల అఖిలవసతుల
కాలితో తన్నేసి జైలులో
చాల బాధలు పడినవారలె
పాలనకు తగినట్టివారని ॥కొ॥

పెదగు మీగడ వెన్నలతో యిం
టరుసపై పొట్టలను పెంచుక
తిరుగులాడెడి పక్షముల కిక
తరుగులేని పరాజయంబని ॥కొ॥


S. BRAHMA

## రంగాగారు మద్రాసు శాసన సభకు నిలబడవలెను.

రంగాగారు భారతదేశ రైతునాయకుడు. రైతు కూలీ ప్రజారాజ్యమే ఆయన ఆశయము. అందుకో సమే భిన్నశక్తులనంతా కేంద్రీకరించి పాటుపడు చున్నారు. మీదుమిక్కిలి మద్రాసు రాష్ట్రంలో జమీందారీ రైతులపట్ల కృషిచేస్తున్నారు.

వ్యవసాయము, రైతు, జమీన్‌రైతు సమస్య లన్నీ రాష్ట్రీయ ప్రభుత్వాధీనములోనున్నది. కావున వాటినిగూర్చి ఎక్కువ కృషిచేయుటకు ఆచార్య రంగాగారు మద్రాసు శాసనసభకు నిలబడాలని మా కోర్కె. ఇందుకు రాష్ట్ర కాంగ్రెస్ పెద్దలుగాని, రంగాగారుగాని ఏమంటారో తెలియదు.

ఏది ఎట్లున్నా ముఖ్యంగా రంగాగారు మద్రాసు శాసనసభకు నిలబడమే అత్యంత అవసరమని మా కోరిక. —జమీన్‌రైతు.

### ఢిల్లీ శాసనసభ నామినేషన్లు.

భారత శాసనసభకు నామినేషన్లు దాఖలుచేయుటకు ఆఖరిగడువు అక్టోబరు 26 తేది యని తెలియుచున్నది.

## మద్రాస్ ప్రధాని పట్టాభి?

శాసనసభలో నాయకత్వమును కాంగ్రెస్ పెద్దల చేతుల్లోనే వుండాలని కాంగ్రెస్ కార్యవర్గం నిశ్చయించుకొనినట్లు తెలుస్తున్నది.

డాక్టర్ పట్టాభిసీతారామయ్యగారు మద్రాస్ అసెంబ్లీకి నిలబడవచ్చునని యాఖీగా తెలుస్తున్నది. రాష్ట్ర శాసనసభ నాయకత్వమును పట్టాభిగారే వహించుతారు.

— (ఆంధ్రపత్రిక విలేఖరి.)

### కాంగ్రెస్‌కు దరఖాస్తులు.

ఆంధ్రదేశంలో భారత శాసనసభకు నిలబడే కాంగ్రెస్‌అభ్యర్థులు రాష్ట్ర కాంగ్రెసుకు అక్టోబరు 10 తేదిలోపల దరఖాస్తులు దాఖలుచేయవలెనని ప్రకాశంగారు ప్రకటిస్తున్నారు.

## మద్రాసు శాసనసభ ఓటర్లుగా చేరుటకు కాలపరిమితి

దరఖాస్తురీత్యా ఓటర్లుగా చేరుటకు కాలపరిమితి యీ నెలాఖరువరకే నిర్ణయింపబడినది.

చదువుకున్న అర్హతమీదమాత్రం చేరదలచువారు అక్టోబరు 15 తేది వరకు చేరవచ్చును. అయితే చదువుకున్నవారు తాము స్వంతముగా దరఖాస్తువ్రాసి అధికారివద్ద దృఢపరచవలెను.

### దరఖాస్తు ఫారాలుగాని, ఓటర్ల లిస్టులుగాని దొరకడంలేదు.

ఓటర్లుగాచేరుటకు యింతవరకు దరఖాస్తుఫారాలు సప్లయిలేదు. ఓటర్ల లిస్టులు దొరకడంలేదు. కావున కాలపరిమితిని పొడిగించవలెను లేనియెడల ఓటర్లకు చాలాఅన్యాయం జరుగును.

## శాసనసభ సర్కిళ్లు మార్చాలి!

వెనుకబడివున్న పడమటి తాలూకాలు. (దర్శి, పొదిలి, కనిగిరి, ఉదయగిరి, రాపూరు, వెంకటగిరి) తూర్పుతాలూకాలు కలగావులంగా కలిసి శాసనసభ సర్కిళ్లుగావుండటంవల్ల పడమటిజనానికి ప్రాతినిధ్యం పూజ్యమౌతున్నది. కాన పడమటి తాలూకాలను రెండుసర్కిళ్లుగాను, తూర్పు తాలూకాలను రెండుసర్కిళ్లుగాను, నిర్ణయించేలా రాయబారములు, ఆందోళన జరుపవలెను.

—అగస్త్యరాజు సుబ్బారాయుడు.

## జస్టీసుపార్టీ మళ్లీ మోటుకుంటుందా?

### పార్టీ చచ్చింది.

జస్టీసుపార్టీ గత ఎలెక్షన్లతో తోక ముడుచుకుంది. తోక ముడుచుకోవడమేగాదు, చివంగితనై కర్మక్రతువులుగూడా జరిగిపోయినాయి 1937 లోనే.

### జమీందార్లు వదులుకొన్నారు.

ఆనాడు ఎలెక్షన్లలో ధన మాన ప్రాణాలర్పి ధను తెగిరించిన జమీందారులంతా పాతిమీకున్న జస్టీసు పార్టీనుండి తిరోధానమైనారు. తిరోధానం కావడమే కాదు, ఏ ఎలెక్షన్లలోగూడా నిలబడగూడదని తీర్మానించుకున్నారు. మీదుమిక్కిలి కాంగ్రెసుతోమాత్రం మతరాం పోటీ నిలవనేగూడదనీగూడ అనుకున్నారు. ఇంకా వీలుంటే కాంగ్రెసువ్యక్తులం ప్రాపకంగూడా సంపాయించాలనుకున్నారు.

ఈకారణంతోనే కస్తూరిదాసుకి వేంకొట్టె వీరాలుగూడా యిచ్చారు. ఇంతా జస్టీసుపార్టీకి జమీందార్లప్రాపకం వుండబోదు అనేదానికి చెప్పవలసి వచ్చింది.

### పెరియార్ గూడా విడిపోయ్యాడు.

ఇక పోతే పక్షివాదియువనాయకుడున్నూ. ద్రవిడస్తాన్ వాది అయిన రామస్వామి నాయకర్ యీ పార్టీతో విడాకులుపొంది ఎప్పుడో తొలగిపోయ్యాడు. ఇక షణ్ముగంచెట్టియార్‌వంటి వారలొకరిద్దరున్నా వారినిపట్టుకొచ్చి కూర్చునబెట్టవలసినదావుగా వున్నాలేగాని పెత్తనం నెత్తినేసుకొనేరకంగా కనిపించడంలేదు.

### రెడ్డిగారి నాయకత్వం

కాగా పోగా బెజవాడ రామచంద్రారెడ్డిగారొకరు మాత్రం ఈ చచ్చినపక్షాన్ని లేవనెత్తడానికి చూస్తున్నారు. కాని యేవిధ్యారణ విస్తరణగాని, ఒక ప్రాధాన్యంగాని, అవసరంగాని లేక, ఎవరో చచ్చు పడవలబడ్డ వృద్ధవాంఛాపరుల ఎలెక్షన్ పిచ్చినమ్రతం నాలుగు ప్రాణాలుపోయి ఒక ప్రాణంమాత్రం తొందినిబట్టుకొని వేలాడుతుండే యీ జస్టీసుపక్షాన్ని రెడ్డిగారు లేవనెత్తడానికి కారణం ఏముంటుంది?

—ఎలక్షన్‌వాలా.

## నమ్మ - నమ్మకపో!

బెజవాడ రామచంద్రారెడ్డిగారు భారత శాసనసభకు పోటీ జేస్తారా?

గుంటూరు 27.9.45.

రెడ్డిగారు ఢిల్లీశాసనసభకు పోటీచేస్తారని, నెల్లూరు, గుంటూరుజిల్లాలోస్థ అభ్యర్థిగా తన సహాయపడతారని మాటవరుసలో రహస్యంగా చెప్పుతున్నట్లు తెలుస్తుంది. దీని నిజానిజాలు విచారించి ముందుసంచికకు తెలుపుతాను.

—గుంటూరు విలేఖరి.

## జమీందారీ విధానము రద్దుకావాలి

బెంగాల్‌ప్రభుత్వం యుద్ధానంతర పునర్నిర్మాణ మునకుగాను ఒక పంచవర్ష ప్రణాళికతయారుచేసింది. పర్మనెంటు సెటిల్మెంటు (జమీందారీవిధానం) రద్దు పరచటం ఒక ప్రధానఅంశం.

ఇటీవల బెజవాడలో ప్రథమ ఆంధ్రరాష్ట్ర పారిశ్రామికమహాసభ జరిగింది. ఆసభను ప్రారంభిస్తూ హైనాపేటియుడు డాక్టర్ జెన్.హన్.సింగ్‌గారు 'జమీందారీవిధానం నిర్మూలనము కానంతకాలం భారత దేశ అభివృద్ధి సమగ్రంగా వుండజాలదు' అన్నారు.

## లకీబోర్డు కేసులు


లకీబోర్డు కేసులు రెండు తిరిగి 24 వ తేదీ విచారణయైనవి. 'జమీన్‌రైతు ప్రతినిధి' 3 వ సాక్షి ప్యాషన్‌సాక్షి గూడూరు నరసారెడ్డి లకీబోర్డులో వైర్ బెట్టింగ్ వున్నదని చెప్పినారు.

ముద్దాయిల పక్షాన గుంటూరు మునిసిపల్ ఆఫీసు డిస్పాచ్‌క్లార్కు సాక్ష్యమిస్తూ, తాను అటుగా పోవ్లా నెనని, అందులో వైర్‌బెటింగ్‌లేదని, చెప్పినారు. లకీబోర్డు కంపెనీ నౌకర్లిద్దరుకూడా ముద్దాయిల పక్షాన సాక్ష్యంలో వైర్‌బెట్టింగ్ లేదని చెప్పినారు. ఏమ్మల ముద్దాయిలు తాము వాగ్మూలములలో నిరపరాధులమని చెప్పుకున్నారు.

అంతట ఉభయపక్షముల న్యాయవాదుల వాద ప్రతివాదములు జరిగినవి. తీర్పు వాయిదావేసింది.

---

అంధ్రదేశంలో అమోఘంగా ఆదరించే ప్రఖ్యాతగాథ
మీ అభిమాన తారాగణంతో వెండితెరపై
అక్టోబరు 10 వ తేదీన ముఖ్య కేంద్రాల్లో విడుదల




కన్నాంబ...శాంతకుమారి....రాజమ్మ...
వరలక్ష్మి...టి.జి.కమల...సుబ్బారావు
సి.యస్.ఆర్...నాగేశ్వరరావు. లంకసత్యం

NARASU RELEASE

